వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 161 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-



## 28న హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం

### కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానం

రాంచీ

జార్ఖండ్ నూతన ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ఈ నెల 28న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తాజా ఎన్నికల్లో జెఎంఎం నేతృత్వంలోని ఇండియా వేదిక ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. గవర్నర్ సంతోష్ గంగ్వార్‌ను ఆదివారం కలిసిన హేమంత్ సోరెన్ తన రాజీనామా సమర్పించారు. మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. రాజీనామాను ఆమోదించిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసేవరకూ తాత్కాలిక ముఖ్యమంత్రిగా -మిగతా 3 లో



ఏడాది పాలన సందర్భంగా సర్కారు సంబరాలు



# 9 రోజుల పాటు ప్రజాపాలన విజయోత్సవాలు

- డిసెంబరుసెంబరు 1 నుంచి 9 వరకు.. రాష్ట్రమంతా ప్రజాపాలన విజయోత్సవాలు
- పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- పెద్దపల్లిలో యువతతో సీఎం రేవంత్‌రెడ్డి సభ
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు
- 26 నియోజకవర్గాల్లో గురుకులాలకు శ్రీకారం
- కేబీఆర్ పార్కు చుట్టూ కూడళ్ల అభివృద్ధికీ..
- దామరచర్లలో విద్యుత్తు కేంద్రం ప్రారంభం

హైదరాబాద్,

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తొమ్మిది రోజుల పాటు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ వ్యాప్తంగా డిసెంబరు 1 నుంచి 9 వరకు ఘనంగా వేడుకలను నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. ఉత్సవాల్లో భాగంగా కీలకమైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. -మిగతా 3 లో



## మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్

తన ఇల్లు విషయంలో వస్తున్న వార్తలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. మధురానగర్‌లో తన ఇల్లు బఫర్ జోన్‌లో ఉందంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ.. "సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. 44 ఏండ్ల క్రితం మా నాన్న నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నాం. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు దుష్ప్రచారం -మిగతా 3 లో

# తెలంగాణ విముక్తికి మరో ఉద్యమం



- 60 ఏండ్ల స్వరాష్ట్ర పోరాటంలో చెరిగిపోని సంతకం కేసీఆర్
- 29న రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

కాంగ్రెస్ కంబంధ హస్తాల నుంచి తెలంగాణను విముక్తి చేయడానికి మరో ఉద్యమం చేపట్టాల్సిన అవసరముందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివార హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన మాటలను స్ఫూర్తిగా -మిగతా 3 లో




## నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

- అదానీపై జేపీసీ వేయాలి
- కేంద్రం వైఖరిపై ప్రధాని ప్రకటన చేయాలి
- అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అదానీ అవినీతిపై చర్చించాలి. కేంద్రం వైఖరిని ప్రధాని మోడీ ప్రకటించాలి.. ఈ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ -మిగతా 3 లో



## ఏపీలో బలపడిన అల్పపీడనం

- నేడు వాయుగుండంగా మారే అవకాశం
- 27, 28 తేదీల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు
- ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ

అమరావతి

హిందూ మహాసముద్రంలో కేంద్రీకృతమైన అల్పపీడనం బలపడింది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదిలి ఈ నెల 25న దక్షిణ బంగాళాఖాతం మధ్య భాగాలపై వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో రెండు రోజుల్లో వాయువ్య దిశగా -మిగతా 3 లో



## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

- -ఏఐసీసీ అగ్ర నేతలతో సమావేశం
- - మంత్రివర్గ విస్తరణ, కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చించే అవకాశం

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. సోమవారం సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు ఎంపీలు కూడా హస్తినకు వెళుతున్నట్టు తెలిసింది. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ జరుగుతందనే ఊహాగానాల మధ్య రేవంత్ పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. -మిగతా 3 లో



## డేటా ఎంట్రీ కీలకమైనది

- డోర్ లాక్, వలసలు వారి వివరాలను సేకరించండి
- జార్ఖండ్ నుంచి కలెక్టర్లు, ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి విక్రమార్క ఆదేశం

హైదరాబాద్

సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందనీ, డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆయన జారండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర కుటుంబ సర్వే వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నతాధికారులు,కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. కాబట్టి వారికి ఫోన్‌కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను నమోదు చేయాలని సూచించారు. వారిని అందుబాటులో -మిగతా 3 లో

# తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చారిత్రాత్మకం

- ప్రజలకిచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం
- వరిపంట సాగులో తెలంగాణ టాప్
- అర్హులందరికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ :

-పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్‌నగర్
తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చారిత్రాత్మకమని పౌరసరఫరాల, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. డిసెంబర్ 7నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతుందున రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రగతి నివేదికను వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన నిరంకుశ పాలనను ప్రజలు వ్యతిరేకించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడంతో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలైన.. మహిళలందరికీ ఉచితంగా బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య ఖర్చులకిచ్చే మొత్తాన్ని రూ. 10 లక్షలకు పెంచినట్టు చెప్పారు. అధికారం చేపట్టిన 10నెలల్లోనే 50వేల ఉద్యోగ నియామకాలు, గృహలక్ష్మి పథకం కింద రూ. 500లకు వంట గ్యాస్, 200యూనిట్ల విద్యుత్‌ను అందిస్తున్నట్టు తెలిపారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, ఇంకా కానీవారికి జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇండ్లు లేని నిరుపేదలందిరికీ రూ.ఎ5లక్షలు అందించి ఇంటి నిర్మాణం చేపట్టనున్నామని చెప్పారు. నీటి పారుదల శాఖ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతులు చేపట్టడంతో పాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు నీరందించే లక్ష్యంతో శాఖ పని చేస్తుందన్నారు. నూతన ప్రాజెక్టులు, లిఫ్టుల నిర్మాణంతో పాటు పాత వాటికి మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 158 మెట్రిక్ టన్నుల వరిపంట సాగై దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి సన్నరకం వరిపంటకు రూ.500 బోనస్ రైతులకు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ. 300కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించామని, హైదరాబాద్ టూ విజయవాడ వయా హుజూర్‌నగర్ %-% కోదాడ మీదుగా రైల్వేలైన్‌కు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో పసలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక అకాడమీ చైర్మెన్ డా. అలైఖ్య, కోదాడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, మందుల సామేలు, రాష్ట్ర టూరిజమ్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి, రాష్ట్ర మార్కెట్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్నయాదవ్, హుజూర్‌నగర్, కోదాడ, నేరేడుచర్ల మున్సిపల్ చైర్‌పర్సన్లు గెల్లి అర్చనరవి, ప్రమీల, బచ్చలకూరి ప్రకాష్, వైస్‌చైర్మెన్ కోతి సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో బాలికపై లైంగికదాడి



తిరుపతి : చాక్లెట్లు కొనిస్తానని చెప్పి ఏడేండ్ల బాలికపై ఓ యువకుడు లైంగికదాడికి పాల్పడిన ఘటన తిరుపతిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీసులు తెలిపిన కథనం మేరకు తిరుపతి ఎంఆర్ పల్లికి చెందిన బాలాజీ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. పది రోజులు క్రితం పక్కింటి బాలికను ఇంట్లో ఎవరూ లేని సమయంలో చాక్లెట్లు కొనిస్తానని మాయమాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దని బాలికను బెదిరించాడు. అప్పటి నుంచి బాలిక కొంత నలతగా ఉండేది. శనివారం బాలికకు తీవ్ర కడుపునొప్పి రావడంతో తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు అనుమానం వచ్చి బాలికను ప్రశ్నించడంతో యువకుడు తన పైన చేసిన అఘాయిత్యాన్ని వివరించింది. బాలిక తల్లిదండ్రులు ఎస్‌వి క్యాంపస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలికను వైద్యపరీక్షల నిమిత్తం పోలీసులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుడు బాలాజీని అదుపులోకి తీసుకొని పొక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచి

మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్
తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా పనిచేస్తున్నదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని మన్సూరాబాద్‌లో జరిగిన పెరిక సామాజిక తరగతి కార్తీక వనభోజనాల కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వన భోజనాలు సామాజిక తరగతుల ఐక్యతకు తోడ్పడతాయన్నారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే చేపట్టిందనీ, దీంతో సామాజిక తరగతుల జనాభా తెలుస్తున్నదన్నారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వ పథకాలు, ఆయా వృత్తుల అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఇంత ప్రాముఖ్యత కలిగిన ఆ సర్వేలో కుల పెద్దలు పాల్గొనాలనీ, సర్వే చేసే వారికి సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడగానే పెరిక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. రూ. 50 కోట్ల నిధులు కేటాయించామన్నారు. యువత ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకునేందుకు దోహద పడుతుందని తెలిపారు.కుల గణన చేసుకోవటం మూలంగా ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరం అభివృద్ధి చేందేందుకు ఉపయోగపడుతున్నదని చెప్పారు. ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ పెరిక కుల కార్పోరేషన్ సాధన సమితి కోరిక మేరకు పెరిక కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేసి, రూ.50 కోట్లు కేటాయించిన ఘన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ అంశం లో అత్యంత ముఖ్య పాత్ర పోషించిన ఆనాటి బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మెన్, ప్రస్తుత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితమేనన్నారు. ఆయనతో పాటు ఇందుకు కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కుల పెద్దలు పాల్గొన్నారు.

# అదానీపై విచారణకు ఆదేశించండి

-సుప్రీంకోర్టులో న్యాయవాది పిటిషన్



న్యూఢిల్లీ : అదానీపై అమెరికా న్యాయస్థానంలో ప్రాసిక్యూటర్లు అవినీతి, లంచం అభియోగాలు మోపిన నేపథ్యంలో ఈ వ్యవహారంపై విచారణకు ఆదేశించాల్సిందిగా అభ్యర్థిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అదానీ, ఆయన సన్నిహితులు భారత ప్రభుత్వ అధికారులకు రూ.2,236 కోట్ల మేర ముడుపులు అందించారంటూ అమెరికా న్యాయస్థానంలో అభియోగాలు మోపినందున వాటిపై భారత దర్యాప్తు సంస్థలు కూడా విచారణ జరిపేలా ఆదేశాలు జారీ చేయాలని న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టును కోరారు. అదానీ గ్రూప్ అనేక అవకతవకలకు పాల్పడిందని ఆరోపణలు వచ్చాయని, దేశ ప్రయోజనాల దృష్ట్యా వాటిపై కూలంకషంగా దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉన్నదని పిటిషనర్ అభ్యర్థించారు. విశాల్ తివారీ తన పిటిషన్‌లో సెబీ పనితీరును కూడా ప్రశ్నించారు. వాటాల ధరలను ఎక్కువగా చేసి చూపడం, సెక్యూరిటీల నిబంధనల ఉల్లంఘన, లావాదేవీలను బయటపెట్టకపోవడం వంటి ఆరోపణలకు సంబంధించి అదానీ గ్రూపుపై విచారణ జరపాల్సిందిగా గత సంవత్సరం మార్చిలో సెబీని సుప్రీంకోర్టు ఆదేశించిందని, అయితే ఇప్పటి వరకూ ఆ వివరాలు బహిర్గతం చేయలేదని, ఈ జాప్యం కారణంగా మదుపుదారుల విశ్వాసం సన్నగిల్లిందని తెలిపారు. సెబీపై విశ్వాసాన్ని కలిగించేందుకు, దాని పారదర్శకతను నిరూపించేందుకు దర్యాప్తు వివరాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. లేకుంటే భారతీయ ఆర్థిక మార్కెట్లపై ఇన్వెస్టర్లు విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉన్నదని పిటిషనర్ హెచ్చరించారు.

## కౌశిక్ రెడ్డికి పోలీసులు నోటీసులు



హైదరాబాద్:
బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పాటు మరికొందరికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. బీఎన్‌ఎస్ 35(3) కింద హుజూరాబాద్ పోలీసులు ఈ నోటీసులు జారీ చేశారు. దళిత బంధు నిధులు విడుదల చేయాలంటూ ఈ నెల 9న బీఆర్‌ఎస్ ధర్నా నిర్వహించారు. అయితే, అనుమతి లేకుండా హైవేపై ధర్నా చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించారని నోటీసుల్లో పేర్కొన్నారు.

# రాజ్యాంగంలో వక్ఫ్ చట్టానికి చోటు లేదు

-రాజ్యాంగంలో వక్ఫ్ చట్టానికి చోటు లేదు
-కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు అదొక ఉదాహరణ : ప్రధాని మోడీ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ :
వక్ఫ్ చట్టంపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత రాజ్యాంగంలో ఆ చట్టానికి చోటు లేదన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీపై ఆయన ఆరోపణలు చేశారు. రాజ్యాంగ లౌకిక సూత్రాలను ఆ పార్టీ వమ్ము చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 'బుజ్జగింపు రాజకీయాలకు' వక్ఫ్ చట్టం ఒక ఉదాహరణగా ఆయన తెలిపారు. రాజ్యాంగంలో వక్ఫ్ చట్టానికి స్థానం లేదని నొక్కి చెప్పారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించటంపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని.. బీజేపీ ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. భారత రాజ్యాంగంలో వక్ఫ్ చట్టం, వక్ఫ్ బోర్డు వంటివి లేవన్నారు. కానీ, ఒక వర్గాన్ని సంతృప్తి పర్చేందుకే కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశంలో వక్ఫ్ చట్టంలో మార్పులకు కేంద్రం యోచిస్తున్నది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమితో పాటు ముస్లిం సంఘాలు కేంద్రం చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఈ చట్టంపై మోడీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మహారాష్ట్రలో అవినీతిరహిత, పారదర్శక పాలనకు ప్రజలు పట్టం కట్టారని మోడీ అన్నారు. ఐక్యంగా ఉంటే, సురక్షితంగా ఉంటామన్న సందేశాన్ని మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఇచ్చాయని చెప్పారు. రాజ్యాంగం పేరుతో కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నదనీ, జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తీసుకొచ్చేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తున్నదని మోడీ తెలిపారు.

# 9 రోజులపాటు ప్రజాపాలన విజయోత్సవాలు

(మొదటి తరువాయి)

9 రోజుల పాటు జరిగే సంబరాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కీలక భూమికగా ఉండేలా కార్యాచరణను రూపొందిస్తోంది. ఈ మేరకు శాఖలవారీగా ఒకటో తేదీ నుంచి వరుసగా నిర్వహించే కార్యక్రమాల ప్రణాళికను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో సమీకృత గురుకుల పాఠశాల సముదాయాల భవనాలకు భూమి పూజ నిర్వహిస్తారు. ఇప్పటికే 28 నియోజకవర్గాల్లో ఈ భవనాల పనులు మొదలయ్యాయి. మరో 26 నియోజకవర్గాల పరిధిలో సమీకృత గురుకులాలలను ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసింది. ప్రజాపాలన విజయోత్సవాల్లో వీటికి శంకుస్థాపన చేయనున్నారు. ఒకటో తేదీ నుంచి 7 వరకు అన్ని గ్రామాల్లో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలుగులోకి తేవడమే లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలను నిర్వహిస్తుంది. డిసెంబరు 4న పెద్దపల్లిలో యువతతో విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. గ్రూప్-4 ఉద్యోగాలు సాధించిన వారికి ఈ సభలో నియామకపత్రాలను అందజేయనున్నారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో 16 కొత్త నర్సింగ్ కాలేజీలతో పాటు, 28 పారా మెడికల్ కాలేజీలను నెలకొల్పనున్నారు. వీటితో పాటు కొత్తగా 213 అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకువస్తారు. ట్రాన్స్‌జెండర్లకు వైద్య సేవలు అందించేందుకు జిల్లాకో ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌లను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు వీరిని వాలంటీర్లుగా నియమిస్తారు. అలాగే గోషామహల్‌లో నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనానికి భూమి పూజ చేస్తారు. ఆరంఘర్-జూపార్క్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించనున్నారు. ఇటీవల నిర్మాణం పూర్తయిన ఆరు మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ప్రారంభిస్తారు. కేబీఆర్ పార్కు సమీపంలో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేసేందుకు రూ.826 కోట్ల భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక సమీపంలో దాదాపు 106 స్టాళ్లతో ఇందిరా శక్తి మహిళా బజార్లను ప్రారంభిస్తారు. తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ భవనానికి శంకుస్థాపనతో పాటు అటవీ పర్యాటక శాఖల ఆధ్వర్యంలో సఫారీ థీమ్ పార్క్, బొటానికల్ గార్డెన్లను ప్రారంభిస్తారు. ఘట్‌కేసర్‌లో బాలికలకు ప్రభుత్వ ఐటీఐ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే పనులు జరుగుతున్న మల్లేపల్లి, మేడ్చల్, నల్లగొండ ఏటీసీలను ప్రారంభిస్తారు. దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల యూనిట్‌ను జాతికి అంకితం చేస్తారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 237 సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో తరగతులను ప్రారంభిస్తారు. కొత్తగా తలపెట్టిన స్పోర్ట్స్ యూనివర్సిటీకి భూమి పూజ చేస్తారు. ఐటీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏఐ సిటీ ఏర్పాట్లతో పాటు పలు ఒప్పందాలు చేసుకోనున్నారు. విజయోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కాలేజీల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. అన్ని స్థాయిల్లోని విద్యార్థులను ఈ వేడుకల్లో భాగస్వామ్యం చేసేలా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. శాఖల వారీగా నిర్ణీత ప్రణాళిక ప్రకారం సంబంధిత మంత్రుల సారథ్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు.. మంత్రులతో పాటు ఈ కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని అధికారులకు సీఎం పిలుపునిచ్చారు.

# తెలంగాణ విముక్తికి మరో ఉద్యమం

(మొదటి తరువాయి)

తీసుకుని పోరాటాలకు సిద్ధం కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని వ్యాఖ్యానించారు. "సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు చిధ్రమైన పరిస్థితి. మళ్లీ ఈ రోజు రాష్ట్రంలో ఆ పరిస్థితులు కనబడుతున్నాయి. అదే నిర్బంధం, అదే అణిచివేత, అవే దుర్భర పరిస్థితులు, ఆందోళనకరమైన వాతావరణం. నాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ ఢిల్లీలోని పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణలో బతుకు అంధకారమైందని రైతులు, ఆటో కార్మికులు, నిర్మాణ రంగంలో ఉండే కూలీలు అట్టడుగు స్థాయి నుంచి సంపన్న వర్గాల వరకు అందరూ బాధపడుతున్నారు" అని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని కొంతమంది బీరాలు పలుకుతున్నారని విమర్శించారు. అలాంటి వారు ఒక సారి చరిత్ర పుటలను తిరగేసి చూడాలని హితవు పలికారు. "60 ఏండ్ల తెలంగాణ ఉద్యమంపై కేసీఆర్ చెరిగిపోని సంతకం చేశారు. 2009 నవంబర్ 29న దీక్ష చేపట్టారు. 'కేసీఆర్ సచ్చుడో%ౌ%తెలంగాణ వచ్చుడో' అన్న మాట దేశ రాజకీయాలను కదిలించింది. ఉద్యమంలో ఉన్న నిర్బంధాలు ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయి. వాటిని ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి" అని కేటీఆర్ పిలుపు నిచ్చారు. దీక్షా దివస్‌ను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రకటించారు. ఈ నెల 29న రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో, పార్టీ కార్యాలయాల్లో దీక్షా దివస్ ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వాటిని విజయవంతం చేసేందుకు పార్టీలోని సీనియర్ నాయకులకు జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించినట్టు తెలిపారు. దీక్షా దివస్ చివరి రోజు డిసెంబర్ 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో కార్యక్రమాన్ని ముగించనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలందరూ పాల్గొంటారని కేటీఆర్ తెలిపారు.

**నిమ్స్‌లో అన్నదానం**

"మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిమ్స్ హాస్పిటల్ పాత్ర ఎంతో ఘనమైనది. నాడు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలించడం జరిగింది. దీక్ష ముగిసే వరకు ఉద్యమానికి కేరాఫ్‌గా నిమ్స్ నిలిచింది. స్వరాష్ట్ర ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిన పాత జ్ఞాపకాలను స్ఫూర్తిగా తీసుకుంటూ నవంబర్ 29న నిమ్స్ ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తాం. రోగులకు పండ్లు, బట్టలు పంచుతాం" అని కేటీఆర్ తెలిపారు.

# నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

(మొదటి తరువాయి)

కమిటీ వేయాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం పార్లమెంట్ అనెక్స్ భవనంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమయంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, కేంద్ర మంత్రి జెపి నడ్డా, అర్జున్ రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్, అనుప్రియా పటేల్ (అప్నాదళ్), సీపీఐ(ఎం) తరఫున ఎంపీ జాన్‌బ్రెట్టాస్, కాంగ్రెస్ నేతలు జైరాం రమేష్, ప్రమోద్ తివారీ, గౌరవ్ గొగొరు, కె. సురేష్, జేడీయూ నేత ఉపేంద్ర కుష్వాహా, కె.ఆర్ సురేష్ రెడ్డి (బీఆర్ఎస్), లావు శ్రీకృష్ణదేవరాయులు (టీడీపీ), వల్లభనేని బాలశౌరి (జనసేన), విజయ సాయిరెడ్డి, మిథున్ రెడ్డి (వైసీపీ), టిఆర్ బాలు, తిరుచ్చి శివ (డీఎంకే), రాం గోపాల్ యాదవ్ (ఎస్పీ), సంజరు సింగ్ (ఆప్), సంతోష్ కుమార్ (సీపీఐ), వైకో (ఎండిఎంకె), సస్మిత్ పాత్ర (బీజేడీ), ఎన్‌కె ప్రేమ్ చంద్రన్ (ఆర్ఎస్‌పీ) తదితరులు పాల్గొన్నారు. అదానీ గ్రూప్‌పై ఆరోపణలు, మణిపూర్ అల్లర్లు, ఉత్తరప్రదేశ్‌లోని ఉప ఎన్నికల్లో అవకతవకలు, వక్ఫ్‌బిల్లుపై సభలో చర్చకు కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. అలాగే కాలుష్యం, రైలు ప్రమాదాలు వంటి అంశాలపై కూడా చర్చించాలని డిమాండ్ చేసినట్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రమోద్ తివారీ మీడియాకు తెలిపారు. ప్రజా ప్రయోజనాల అంశాలపై చర్చ జరపాలని స్పష్టం చేశామన్నారు. అయితే అన్ని అంశాలపై చర్చకు కేంద్రం సిద్ధంగా ఉందని, సభ సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కోరారు. కాగా, పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు జరగనున్నాయి. నవంబర్ 26న 75 ఏండ్ల రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంట్రల్ హాల్‌లో సంవిధాన్ సదన్ నిర్వహించనున్నట్టు కేంద్రం వెల్లడించింది. మరోవైపు వక్ఫ్‌సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఈ నెల 29న తన నివేదికను పార్లమెంట్ కు సమర్పించే అవకాశం ఉంది. అలాగే వక్ఫ్‌బిల్లుతో సహా మొత్తం 16 బిల్లులను ఆమోదించుకునేందుకు జాబితా చేసింది.

పార్టీ ఫిరాయింపుల నిరోధక బిల్లు తీసుకురావాలి :కెఆర్ సురేష్ రెడ్డి (బీఆర్ఎస్)

ప్రభుత్వం తెచ్చే 16 బిల్లులతో పాటు "పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం సవరణ బిల్లు"ను కూడా తీసుకురావాలని బీఆర్ఎస్ ఎంపీ కెఆర్ సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం అఖిల పక్ష సమాశానికి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులే కాదు, ప్రయివేట్ మెంబర్ బిల్లులపై కూడా పార్లమెంట్ లో సమగ్రంగా చర్చ జరగాలని కోరారు. కోర్టులపై ఇప్పటికే కేసుల ఒత్తిడి ఎక్కువగా ఉందని, పార్లమెంట్ పరిధిలోని అంశాలను కోర్టులకు తీసుకువెళ్లకుండా చట్టసభల్లోనే పరిష్కరించాలని కోరారు. "వక్ఫ్ చట్ట సవరణ బిల్లు మైనారిటీలకు వ్యతిరేకంగా ఉంటే తాము వ్యతిరేకిస్తామని అన్నారు. సమాజంలో విభజన, విభేదాలకు దారితీసే చర్యలను తాము సమర్థించమని పేర్కొన్నారు. విభజన చట్టం హామీలు పదేండ్లయినా పూర్తిగా అమలు కాలేదని, కాబట్టి ఇందులో సవరణలు చేస్తూ బిల్లు తీసుకురావాలని అన్నారు. సేకరణ చట్టానికి వ్యతిరేకంగా ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. "గిరిజన-ఆదివాసీ, దళితుల" భూములను సేకరిస్తోందని విమర్శించారు. ఈ అంశాలన్నింటినీ పార్లమెంటులో ప్రస్తావిస్తామని, చర్చకు పట్టుపడతామని అన్నారు.

లేటరల్ ఎంట్రీ ఉద్యోగాల భర్తీపై పార్లమెంటరీ కమిటీ లేటరల్ ఎంట్రీతో ఉద్యోగాల భర్తీ సమస్యను పరిశీలించడానికి పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ శాఖల్లోని కీలక పోస్టుల భర్తీకి సంబంధించి ఈ ఏడాది ప్రారంభంలో రాజకీయ దుమారం రేపిన అంశాన్ని పార్లమెంటరీ కమిటీ పరిశీలించనుంది. లోక్‌సభ సెక్రెటేరియట్ వెల్లడించిన వివరాల ప్రకారం 2024-25లో పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, లా అండ్ జస్టిస్‌పై డిపార్ట్‌మెంట్ సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఎంపిక చేసిన సబ్జెక్టులలో సివిల్ సర్వీసెస్‌లో లేటరల్ ఎంట్రీ ఒకటి ఉంది. ఈ ఏడాది ఆగస్టులో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీపీఎస్సీ) కాంట్రాక్ట్ ప్రాతిపదికన లేటరల్ ఎంట్రీ మోడ్ ద్వారా భర్తీ చేయడానికి 45 పోస్టులను (10 జాయింట్ సెక్రెటరీలు, 35 డైరెక్టర్లు, డిప్యూటీ సెక్రెటరీల) ప్రకటన చేసింది. ఈ ప్రకటన ప్రతిపక్షాలతో పాటు లోక్ జనశక్తి పార్టీ (జేఎల్‌పీ), జేడీయూ వంటి ఎన్‌డీఏ మిత్రపక్షాల నుండి వ్యతిరేకత వ్యక్తం అయింది. సీపీఐ(ఎం)తో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్‌జేడీ తేజస్వీ యాదవ్‌లతో సహా పలువురు నాయకులు షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ), ఓబీసీ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తుందని ధ్వజమెత్తారు. దీంతో ప్రభుత్వం తన ప్రకటనను రద్దు చేయాలని యూపీపీఎస్సీని కోరింది. బ్యూరోక్రాట్‌లు సాధారణంగా సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ ప్రాసెస్ ద్వారా రిక్రూట్ చేయబడతారు. అయితే లేటరల్ ఎంట్రీ నియామకాలకు రిజర్వేషన్ కోటా వర్తించదు. ఇప్పటివరకు, 63 నియామకాలు లేటరల్ ఎంట్రీ ద్వారా జరిగాయి. వాటిలో 35 నియామకాలు ప్రయివేట్ రంగం నుంచి ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం ప్రస్తుతం 57 మంది అధికారులు మంత్రిత్వ శాఖలు/విభాగాల్లో పదవుల్లో ఉన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2018లో ఈ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు.

## 28న హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం

(మొదటి తరువాయి)

కొనసాగాలని కోరారు. హేమంత్ సోరెన్ వెంట జార?ండ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ గులాం అహ్మద్ మీర్, ఆర్‌జెడి నాయకులు జయ ప్రకాశ్ నారాయణ యాదవ్ ఉన్నారు. గవర్నర్‌తో భేటీ తరువాత మీడియాతో హేమంత్ సోరెన్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాలని గవర్నర్ తమను ఆహ్వానించినట్లు చెప్పారు. ఈ నెల 28న కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయనుందని తెలిపారు. ఆయనతోపాటు 12 మంది వరకూ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారని సమాచారం. లెజిస్లేటివ్ పార్టీ నేతగా హేమంత్ సోరెన్ ఎన్నిక రాజ్‌భవన్‌కు వెళ్లేముందు హేమంత్ సోరెన్ తన అధికారిక నివాసంలో జెఎంఎం ఎమ్మెల్యేలతోపాటు ఇండియా వేదిక ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జెఎంఎం లెజిస్లేటివ్ పార్టీ నాయకుడిగానూ, ఇండియా వేదిక సిఎం అభ్యర్థిగాను హేమంత్ సోరెన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశం తరువాత రాజ్‌భవన్‌కు ఇండియా వేదిక నాయకులతో కలిసి హేమంత్ సోరెన్ వెళ్లారు. తనకు మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్‌కు అందజేశారు. రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు గాను ఇండియా వేదిక 56 స్థానాల్లో విజయం సాధించింది. ఎన్‌డిఎ 24 స్థానాలకే పరిమితమైంది. జెఎల్‌కెం ఒక స్థానంలో గెలుపొందింది.

## మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు

(మొదటి తరువాయి)

చేస్తున్నారు. ఒకప్పటి పెద్ద చెరువునే 25 ఏండ్ల క్రితం క ృష్ణకాంత్ పార్కుగా మార్చారు. క ష్ణకాంత్ పార్క్‌కు మా ఇంటికి మధ్య వేలాది ఇండ్లు ఉన్నాయి. చెరువు కట్టకు దిగువన 10 మీటర్లు దాటితే బఫర్ జోన్‌పరిధిలోకి రావు. మా ఇల్లు చెరువు కట్టకు దాదాపు కిలోమీటర్ దూరంలో ఉంది" అని తెలిపారు.

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి తరువాయి)

మంత్రివర్గ విస్తరణతో పాటు పెండింగ్‌లో ఉన్న కార్పొరేషన్ పదవుల భర్తీపై కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉంది. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో పాటు అగ్ర నేతలు సోనియా ఇతర ముఖ్య నేతలను కలిసి సీఎం ఆహ్వానించనున్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు సభకు హాజరుకావాలని రాహుల్ గాంధీని కోరనున్నట్టు తెలుస్తోంది. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా కూతురు వివాహానికి హజరు కానున్నారు.

## ఏపీలో బలపడిన అల్పపీడనం

(మొదటి తరువాయి)

తమిళనాడు- శ్రీలంక తీరాల వైపు వెళ్లే అవకాశం ఉందన్నారు. వాయుగుండం ప్రభావంతో ఈ నెల 27 నుంచి 30 వరకు కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతుల పంట పొలాల్లో నిలిచిన అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని, ఉద్యానవన పంట మొక్కలు / చెట్లు పడిపోకుండా నిలబడేందుకు కర్రలతో సపోర్టు అందించాలని సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## డేటా ఎంట్రీ కీలకమైనది

(మొదటి తరువాయి)




ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాఠశాల్లో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం ప్రత్యేక దృష్టికి సాధించిందని చెప్పారు. ఈ రకమైన సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం, జీహెచ్ఎంసీ కమిషనర్, అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఈ విభజనలతో దేశం ఏమయ్యేట్టు?

రాజకీయ పార్టీలు సమాజాన్ని విడగొడుతున్నాయన్నది ప్రస్తుతం దేశమంతటా తీవ్రస్థాయిలో చర్చింపబడుతున్న విషయం. ఎన్నికల సమయంలో ప్రధాన జాతీయ పార్టీలు రెండూ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. హిందూ సమాజాన్ని కులాలుగా విడగొట్టుతున్నారని ఒక పార్టీ ఆరోపణ. హిందువులు–ముస్లింలను విడగొడుతున్నారని మరొక పార్టీ ఆరోపణ. ఈ రెండు ఆరోపణల్లోనూ కొంత సత్యం ఉంది. అయినా దేశ సంరక్షణ, దేశ సమైక్యత దృష్ట్యా ఏ వాదం సరైనది అన్న విషయాన్ని పరిశీలించాలి. హిందూ సమాజాన్ని కులాలుగా విడగొడుతున్నారు అనే ఆరోపణను చూద్దాం. హిందూ సమాజంలో 4 వర్ణాల వ్యవస్థ అనాదిగా ఉంది. అన్ని ప్రాచీన సంస్కృతుల్లో అలాగే ఉండేది. ఈ వ్యవస్థను వేదంలోని కొన్ని భాగాల్లోనూ, భగవద్గీతలోనూ చూడగలం. మత గ్రంథాలే ఈ విభజనకు మూలం అని అంగీకరించాలి. అయితే సమాజం అవసరాలను బట్టి, వృత్తుల ఆధారంగా ఏర్పడిన అనేక కులాలు %–% కమ్మరి, కుమ్మరి, నేతకారులు, స్వర్ణకారులు మొదలైనవి, వృత్తుల ఆధారం కాకుండా ఏర్పడిన కులాలు – రెడ్డి కమ్మ మొదలైన వేలాది కులాలకు హిందూమత గ్రంథాలు మూలం కాదు. అనేక సామాజిక కారణాల వల్ల ఏర్పడినవే ఆ కులాలు. అయినా సమాజంలో అదివరకు నాలుగు వర్ణాల మధ్య ఉన్న హెచ్చుతగ్గుల భావన ఈ వేలాది కులాలకు కూడా వర్తింపబడింది. మతంతో ప్రమేయం లేకుండా కేవలం సమాజంలోని వ్యక్తులు చేసిన విభజన ఇది. వృత్తిని బట్టి ఏర్పడిన కులాలు యూరప్ లాంటి దేశాల్లో ఉన్నప్పటికీ పారిశ్రామిక విప్లవం తర్వాత అవి సమసి పోయాయి. బ్రిటిష్ పాలనలో ఉన్నందువల్ల మనదేశంలో పారిశ్రామిక విప్లవం రాలేదు, సమాజంలో మార్పు రాలేదు. దానికి భిన్నంగా బ్రిటిష్ ప్రభుత్వం కులాల లెక్కింపును చేపట్టి కులాల మధ్య హెచ్చుతగ్గుల్ని నిర్ణయించి, కొన్ని వర్గాలకు రాయితీలు ఇవ్వడం కొన్ని వర్గాలను దూరం ఉంచడం ద్వారా కులవ్యవస్థను మరింత పటిష్టం చేసింది. అంతేకాక కొన్ని వర్గాలపై పీడించబడ్డవారు, మరికొన్ని వర్గాలపై పీడించే వర్గాలు అనే ముద్రను వేసింది. దీని ద్వారా వలసపాలకుల వ్యూహంలో భాగమైన మతాంతరీకరణ సులభమయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దురదృష్టవశాత్తు రాజకీయ కారణాలవల్ల కులాల పార్టీలు ఏర్పడడం, అలాగే సామాజిక న్యాయం పేరిట కొన్ని వర్గాలకు రాయితీలు ఇవ్వడం, వారిని ఓటు బ్యాంకులుగా తయారు చేయడం వల్ల సహజంగా సమసిపోవాల్సిన కులవ్యవస్థ మరింత పటిష్ఠంగా నిలిచింది. ఇప్పుడు రెండవ ఆరోపణను పరిశీలిద్దాం. ఒక జాతీయ పార్టీ హిందువులను, ముస్లింలను విడదీస్తోందని ఆరోపణ. హైందవం, ఇస్లాం రెండూ మతాలే. వీటికి విభిన్న సిద్ధాంతాలున్నాయి. హిందూ సిద్ధాంతంలో ఇతర మతాలను నిర్మూలించాలన్న, ప్రపంచమంతా హిందూ మతాన్ని వ్యాపింపజేయాలన్న ఆదేశాలు లేవు. ఇస్లాంలో ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. అందువల్ల ఇస్లాంను నమ్మేవారు, నమ్మనివారు అంటూ ప్రపంచంలోని మనుషులందరూ రెండు వర్గాలుగా విభజింపబడ్డారు. తమ మతాన్ని నమ్మని వారిని క్రమక్రమంగా తమ మతంలోకి తీసుకురావడమే దేవుడిచ్చిన ఆదేశం. కాబట్టి ఈ రెండు వర్గాలను కలిపి ఉంచాలని ఒక వర్గం వారు చేస్తున్న వాదన ఎంతవరకు ఆచరణలో సాధ్యమవుతుందో తెలియదు. మత గ్రంథం ఆధారంగా ఇదివరకే విడిపోయిన వారిని ఇప్పుడు ఎవరు విడదీస్తున్నట్లు? మన దేశానికి స్వతంత్రం రాక ముందు నుండి ఒక వర్గం వారు మరొక వర్గంపై ఇదే ఆరోపణను చేస్తూ వచ్చారు. వీరు ఒక విధంగా ఆశావాదులు, అందరూ కలిసి ఉంటారు అనే భావన కలిగినవారు. ఈ వాదన అందరికీ ఉదారవాదంగాను, ఆమోదయోగ్యంగాను కనిపిస్తుంది. కానీ హిందువులు ముస్లింలు ఒకటిగా ఉండలేము అనే వాదనతోనే భారతదేశ విభజన జరిగింది. మేము హిందువులతో కలిసి ఉండలేమన్న వాదన ఇస్లాం నుండి వచ్చింది. ఇప్పుడు కూడా, భారతదేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చడం తమ లక్ష్యం అంటూ ఆ మత పెద్దలు అనేక మంది బాహాటంగా ప్రకటించడాన్ని చూస్తున్నాం. స్వాతంత్ర్య సాధన తర్వాత 70 ఏళ్లకు పైగా క్రమక్రమంగా ముస్లిం సమాజం ఒక పార్టీకి ఓటు బ్యాంకుగా మారింది. అలాగే క్రైస్తవ సమాజం కూడా. దీనికి తోడు మరిన్ని ఓటు బ్యాంకుల్ని పొందగలిగితే శాశ్వతంగా అధికారంలో ఉండగలమనే వ్యూహం ఒక జాతీయ పార్టీది. అందువల్ల ఈ రెండు వర్గాలను కలపడం అనే వాదన ఆశావాదమా లేక అవకాశవాదమా అని సందేహం కలుగుతుంది. అమెరికాలో ఇటీవలి పరిణామాల్ని గమనిస్తే సరిగ్గా ఇలాంటి వ్యూహాన్ని ఒక పార్టీ వారు అమలు చేశారు కానీ ఊహించిన ఫలితాలు రాలేదు. మనదేశంలో ఈ రెండు వర్గాలు చేస్తున్న ప్రయోగాల పరిణామాలు ఎలా ఉంటాయి? మొదటగా కులాల లెక్కింపును గమనిద్దాం. సామాజిక మార్పు, ఆధునికీకరణ వల్ల సహజంగా కనుమరుగవడానికి సిద్ధంగా ఉన్న కులాలను మళ్లీ లేవగొట్టి వారి మధ్య గోడల్ని పటిష్ఠం చేయడం వల్ల కులాల వారీగా ప్రాంతీయ పార్టీలు రావచ్చు. హిందూ మతానికి కులాలకు సంబంధం లేకపోయినా ఈ కులాలన్నిటికీ హిందూ మతమే కారణం అని హిందూ మతంపై నింద కూడా పడుతుంది. కులాల హెచ్చుతగ్గులపైన మరిన్ని వ్యాసాలు, కథనాలు రావడం వల్ల తాము పీడింపబడినవారు అనే భావన కొన్ని వర్గాల్లో పెరగడం, ఇతర మతాల్లోకి వెళ్లడం సహజంగా జరుగుతుంది. రెండు అబ్రహామిక్ మతాలు బలపడినప్పుడు దేశాన్ని ఏ విధంగా విభజించగలం అని సుమారు 15 సంవత్సరాల క్రితం అమెరికాలోని ప్రిన్సిటన్ యూనివర్సిటీలో చేసిన విశ్లేషణలను రాజీవ్ మల్హోత్రా 'బ్రేకింగ్ ఇండియా' అనే పుస్తకంలో ముఖచిత్రంగా చూపారు. భారతదేశం ఆ విధంగా మూడు, నాలుగు భాగాలుగా విభజింపబడే అవకాశం ఉంటుంది. భారతదేశం ప్రపంచంలో ఒక శక్తిగా ఎదుగుతున్నదని ఒకవైపు భావిస్తున్న సమయంలో ఇలాంటి పరిణామాలు దానికి వ్యతిరేక దిశలో దేశాన్ని లాక్కు వెళతాయి. సంతృప్తికరణ విధానంతో ఒక వర్గానికి పెద్దపీట వేయడం మరొక వర్గంలో అసంతృప్తినే నిలుపుతుంది. అందువల్ల రెండు వర్గాలను వీరు కూడా విడదీసినట్లే. అంతేగాక హిందూ సమాజంలో దానిపట్ల రియాక్షన్ (ప్రతిక్రియ) వచ్చి వారందరూ ఏకమయ్యే అవకాశం ఉంది. అలాంటి అవకాశం ఇవ్వకుండా వారిని కులాలుగా చీల్చడం అన్నది అధికారం పొందాలనే వ్యూహంలో ఒక ఎత్తుగడ కావచ్చు.

# భారత రాజ్యాంగ మాతృమూర్తులు





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించింది. ఈ దృష్ట్యా ఈ ఏడాది మన రాజ్యాంగ అమృతోత్సవ సంవత్సరం. ఆ అద్భుత మౌలిక శాసన రూపకల్పనలో పాల్గొన్న 15 మంది మహిళామూర్తుల గురించి ఈ అమృతోత్సవ సంవత్సరంలో ప్రత్యేకంగా గుర్తుచేసుకోవడమనేది మన నైతిక కర్తవ్యం. ఈ అసాధారణ మహిళలు తమ వ్యక్తిగత జీవితాల్లో ఎదురైన ఎన్నో ప్రతికూలతలు అధిగమించి ప్రజా జీవితంలో జీవించినవారు. రాజ్యాంగ పరిషత్తులో వారు చర్చకు పెట్టిన విషయాలు దూరదృష్టితో కూడినట్టివి. వివిధ అంశాలపై వారి వాదనా పటిమ అసమానమైనది. మన సమున్నత రాజ్యాంగ స్రష్టలుగా చరిత్రలో నిలిచిపోయిన ఆ మహిళామణులు: అన్నే మాస్కారిని, దాక్షాయణి వేలాయుధన్, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, సరోజినీ నాయుడు, కమల చౌదరీ, రాజకుమారి అమృత్‌కౌర్, అమ్ము స్వామినాథన్, లీల రాయ్, రేణుక రే, బేగం ఐజాజ్ రసూల్, హంసా జీవరాజ్ మెహతా, మాలతి చౌదరీ, పూర్ణిమా బెనర్జీ, సుచేతా కృపాలానీ. ఈ మహిళలు విభిన్న సామాజిక నేపథ్యాల నుంచి, వివిధ వృత్తులు, లేదా వ్యాపకాల నుంచి జాతీయోద్యమంలోకి వచ్చినవారు. వారిలో కొందరు బారిష్టర్లు, సంఘసంస్కర్తలు. వీరిలో ప్రతి ఒక్కరికీ సొంత సైద్ధాంతిక దృక్పథాలు ఉన్నాయి. అయినప్పటికీ రాజ్యాంగ సభ చర్చల్లో వారు చూపించిన శ్రద్ధాశక్తులు ప్రశస్తమైనవి. రాజకీయ, ఆర్థిక, సామాజిక విషయాలతో పాటు, మహిళా సమానత్వం, బాలికావిద్య, అణగారిన వర్గాల అభ్యున్నతి మొదలైనవాటిపై ఆ మహిళా రాజ్యాంగ నిర్మాతలు మౌలిక ప్రతిపాదనలు చేశారు ఉమెన్స్ ఇండియా అసోసియేషన్‌ను స్థాపించిన అమ్ము స్వామినాథన్ రాజ్యాంగం ఇచ్చిన సమానత్వాన్ని ఆమోదించగా, హంసా మెహతా సమానత్వాన్ని ఆమోదిస్తూనే, మహిళలకు రాజకీయ, అర్థిక, సాంఘిక రంగాలలో సమాన అవకాశాలు ఉండాలని డిమాండ్ చేసారు. హంసా మెహతా, రాజకుమారి అమృత్ కౌర్ మహిళా హక్కులు, విధులు అనే చార్టర్‌ను తయారుచేయటంతో పాటు యూనిఫామ్ సివిల్ కోడ్ (ఉమ్మడి పౌరస్మృతి) అమోదించాలని కోరారు. ఇది జరిగినప్పుడే సమాజంలోని అన్ని వర్గాల మహిళలకు సమాన హక్కులు లభిస్తాయని స్పష్టం చేశారు. ఈ పదిహేనుమంది మహిళల్లో అతి పిన్న వయస్కురాలు, దళిత మహిళ అయిన దాక్షాయణి వేలాయుధన్ దళితుల హక్కుల గురించి మాట్లాడుతూ హరిజన్, క్రిస్టియన్, ముస్లిం లేదా సిక్కు.. ఏ విధమయిన కుల, మతవాదమైనా జాతి అనే భావనకు విరుద్ధమని వక్కాణించారు. దళితులు బానిసలుగా ముఖ్యంగా ఆర్థిక బానిసలుగా ఉన్నంతకాలం, వారికి ప్రత్యేక రిజర్వేషన్ అన్నదానికి అర్థం ఉండదు. 'ప్రత్యేక నియోజకవర్గాలు' అన్న డిమాండ్ దళితుల పట్ల సరైన అవగాహన లేకపోవటంవల్ల, వాళ్ళని సమాజం హీనంగా చూస్తుండడం వల్ల వస్తుందని' అంటూ రిజర్వేషన్లను ఆమె వ్యతిరేకించారు. ఆమె ఈ వాదనకు చాలామంది సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. బేగం ఐజాజ్ రసూల్ అయితే రిజర్వేషన్ అన్నది ఆత్మఘాతుక ఆయుధం అని అన్నారు. రిజర్వేషన్ అన్నది దళితులకు దళితేతరులకు మధ్య అగాధం సృష్టిస్తుందని అన్నారు. చాలామంది మహిళా సభ్యులతో పాటు, డా. అంబేద్కర్, మినూ మసాని, నెహ్రూ, ఇంకా చాలామంది కుల, జాతి, మత గుర్తింపులు కాకుండా ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలని కోరుకున్నారు. అలాంటి ఒక గుర్తింపు మాత్రమే మతం కబంధ హస్తాల నుంచి దళితులని, మహిళలని రక్షిస్తుందని దాక్షాయణి అన్నారు (అయితే నేటికీ కూడా దళితుల హక్కులు కాలరాయబడుతున్నాయి. స్వాతంత్ర్య శతాబ్దికి చేరువవుతున్న ప్రస్తుత కాలంలో కూడా దళితులు, మహిళలపై అత్యాచారాలు, నానా దాష్టీకాలు జరుగుతూనే ఉన్నాయి). దేశ పౌరుల ప్రాథమిక హక్కుల రక్షణకు, ఆదేశిక సూత్రాలు సక్రమంగా అమలయ్యేలా బాధ్యత వహించేందుకు ఒక స్వతంత్ర అధికార యంత్రాంగం ఉండాలని బేగం ఇజాజ్ రసూల్ సూచించారు. పౌర స్వేచ్ఛ పరిపూర్ణంగా ఉండాలంటే, ప్రాథమిక హక్కులకు తక్కువ మినహాయింపులు ఉండాలని ఆమె కోరారు. బేగం ఇజాజ్ రసూల్ వాదనను అమ్ము స్వామినాథన్ బలపరుస్తూ ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు మన రాజ్యాంగ సౌధానికి రెండు బలమైన స్తంభాలు అని అభివర్ణించారు. దాక్షాయణి వేలాయుధన్ సమాజంలో బలవంతపు శ్రమని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. దుర్గాబాయి దేశముఖ్ కానిస్టిట్యూషనల్ రెమెడీని పౌరులకి గల ఒక ముఖ్యమైన హక్కు అని అభివర్ణించారు. హిందీని రాష్ట్ర భాషగా అంగీకరిస్తూనే, ఆ భాషను హిందీయేతరులపై బలవంతంగా రుద్దకూడదని ఆమె స్పష్టం చేశారు. మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం ఈ మహిళా సభ్యులు అందరూ బలంగా వాదించారని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పూర్ణిమా బెనర్జీ, రేణుకా రే ఉన్నత విద్యార్హతలు పొందే విషయంలో మహిళలకు సమాన అవకాశాలు ఉండాలని, విద్యాసంస్థలలో మతపరమైన బోధనలు ఉండరాదని, అప్పటికే ఉన్న విద్యాసంస్థలలో మతపరమైన బోధనలను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.

# చంద్రబాబు చేతికి జగన్ జుత్తు!



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు మహర్దశ నడుస్తున్నట్టుగా ఉంది. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తనను ముప్పుతిప్పలు పెట్టడమే కాకుండా చివరకు జైలుకు కూడా పంపిన జగన్మోహన్‌రెడ్డి జుత్తు మాత్రమే కాదు%–% ఏకంగా పీక ఇప్పుడు చంద్రబాబు చేతికి చిక్కింది. మొదటి నుంచీ డబ్బు పిచ్చి ఉన్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత రెచ్చిపోయారు. ఈ క్రమంలో ప్రపంచ కుబేరుడు కావాలన్న దురాశను అణువణువునా నింపుకొన్న గౌతమ్ అదానీతో చేతులు కలిపారు. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలపై 25 ఏళ్లలో దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల అదనపు భారం పడేలా అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం తెర మీదకు వచ్చింది. రెండు రోజుల క్రితం వరకు గుట్టుగా ఉన్న ఈ అతి భారీ కుంభకోణం అమెరికా చట్టాల పుణ్యమా అని వెలుగులోకి వచ్చింది. దీంతో చంద్రబాబు చేతికి పాశుపతాస్త్రం దొరికినట్టయింది. ఒకవైపు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యతతోపాటు రాజకీయ ప్రత్యర్థి జగన్‌రెడ్డిని రాజకీయంగా దెబ్బతీసే గొప్ప అవకాశం ఈ కేసు వెలుగులోకి రావడంతో చంద్రబాబుకు లభించింది. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు అక్రమ సంపాదనకు అలవాటుపడిన జగన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 'నాకేంటి?' అన్న ధోరణిలోనే వ్యవహరించారు. ఫలితంగానే ఈ కేసు జగన్ మెడకు చుట్టుకుంది. 'గతంలో నేను అధికారంలో ఉన్నానా? ఎప్పుడైనా నేను సెక్రటేరియట్‌కు వెళ్లానా?' అని ఫీంకరించిన జగన్‌రెడ్డి ఇప్పుడు కూడా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకీ) అనే కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటే అవినీతికి పాల్పడ్డానని ఎలా చెప్పగలరని బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. సెకీని అడ్డుపెట్టుకొని అదానీ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నందుకు జగన్‌రెడ్డికి 1750 కోట్ల రూపాయలు లంచంగా వచ్చినట్టు అమెరికా దర్యాప్తు సంస్థలు న్యాయస్థానానికి సమర్పించిన చార్జ్‌షీటులో పేర్కొన్నాయి. తనకు ఏ పాపం తెలియదని జగన్‌రెడ్డి బుకాయించే అవకాశం లేకుండా అమెరికా దర్యాప్తు సంస్థలు ఈ వ్యవహారంలో ఆధారాలు సేకరించాయి. అమెరికాలో ఉంటున్న గౌతమ్ అదానీ ప్రతినిధి సాగర్ అదానీ ఫోన్‌ను అమెరికా దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకొని విశ్లేషించినప్పుడు ఈ ముడుపుల బాగోతం బయటపడింది. అమెరికాలోని పెట్టుబడిదారుల నుంచి అదానీ గ్రూపు సేకరించిన వేల కోట్ల నిధుల నుంచి దాదాపు 2200 కోట్లను ముడుపుల కోసం మళ్లించారు. భారతదేశంలో ఏయే రాష్ట్రాలలో ఎవరెవరికి ఎంత మొత్తంలో లంచాలు ఇచ్చారనే వివరాలు కూడా సాగర్ అదానీ ఫోన్‌లో లభించాయి. దీంతో ఈ కేసులో తిరుగులేని ఆధారాలు లభించినట్టయింది. ఇప్పుడు ఈ సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం ఎప్పుడు ఎలా జరిగిందో చూద్దాం!

### పవర్'ఫుల్ డీల్...

భవిష్యత్ అవసరాల కోసం పది వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు జగన్‌రెడ్డి ప్రభుత్వం 2021లో టెండర్లు పిలిచింది. అంతకు కొద్దిగా ముందు కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీ 12000 మెగావాట్ల సోలార్ విద్యుత్ సరఫరాకు టెండర్లు పిలవగా... యూనిట్ 2.92 రూపాయల వంతున సరఫరా చేయడానికి అదానీ గ్రీన్ ఎనర్జీ, అజూర్ పవర్ ఎనర్జీ లిమిటెడ్ టెండర్లు దాఖలు చేసి దక్కించుకున్నాయి. తాము ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీలు సరఫరా చేసే విద్యుత్‌ను ఆయా రాష్ట్రాలకు సరఫరా చేసి ఏడు శాతం కమీషన్లు తీసుకోవడం వరకే సెకీ పాత్ర పరిమితం. అంటే, ప్రైవేటు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య కేంద్ర సంస్థ అనుసంధానకర్తగా వ్యవహరిస్తుందన్న మాట! అదానీ, అజూర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్న సెకీద్వారా యూనిట్ 2.92 రూపాయల వంతున విద్యుత్ కొనుగోలు చేయడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుకు రాలేదు. ఇదే సమయంలో రాజస్థాన్‌లో ఉత్పత్తి అయిన సోలార్ పవర్‌ను యూనిట్‌కు 1.99 పైసలకే గుజరాత్‌కు విక్రయించారు. దీంతో భవిష్యత్తులో సోలార్ విద్యుత్ ధరలు పడిపోతాయని భావించిన గౌతమ్ అదానీ రంగప్రవేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని కలిశారు. ఆ వెంటనే సెకీ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాసింది. అదానీ, అజూర్ కంపెనీలతో 2.92 రూపాయలకు కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ యూనిట్ 2 రూపాయల 49 పైసలకే సరఫరా చేస్తామని సెకీ ఆఫర్ ఇచ్చింది. అంతకు ముందే అప్పటి ముఖ్యమంత్రితో అదానీ సమావేశం జరగడంతో రాష్ట్ర ప్రభుత్వం పది వేల మెగావాట్ల విద్యుత్ కోసం పిలిచిన టెండర్లను రద్దు చేసుకుంది. ఇదంతా రహస్యంగా జరిగిపోయింది. ఇప్పుడు సెకీతో ఒప్పందం కుదుర్చుకుంటే కుంభకోణం జరిగిందని ఎలా చెబుతారు? అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. గతంలో నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్(ఎన్బీసీసీ) అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ ఉండేది. పోటీ లేకుండా పనులు దక్కించుకోవాలనే కంపెనీలు ఎన్బీసీసీని కవచంగా వాడుకునేవి. పనులను ముందుగా ఎన్బీసీసీకి నామినేషన్‌పై కట్టబెట్టేవారు. ఆ తర్వాత ఎన్బీసీసీ నుంచి బ్యాక్ టు బ్యాక్ ఒప్పందం కింద డీల్ కుదుర్చుకున్న కంపెనీలు పనులు పొందేవి.

# ఈ నెల 26న బిఆర్ఎస్ జిల్లా జనరల్ బాడీ సమావేశం..

**-ముఖ్య అతిథిగా హాజరుకానున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి..**
**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలి..**
**-బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్..**



**ప్రజా స్వేచ్ఛ సూర్యాపేట నవంబర్ 24:**
ఈనెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ఈనెల 26న నిర్వహించనున్న జిల్లా స్థాయి సన్నాక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, నెమ్మది బిక్షం, బాషా, ముద్ద మధుసూదన్ రెడ్డి, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

**-శాఖాహారమే మానవుల ఆహారం**
**-శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవం**




**సంస్థాన్ నారాయణపురం మండలం ప్రజా స్వేచ్ఛ నవంబర్ 24:**
నిత్య ధ్యానంతో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, బుద్ధి సూక్ష్మత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వ్యవస్థాపకురాలు దేశిడి ప్రభావతి తెలిపారు. శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన ధ్యానులు శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ధ్యాన మందిరం వద్ద సామూహికంగా ధ్యానం చేశారు. కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ, ప్రకృతి సహజంగా ఉండే విశ్వమయ ప్రాణశక్తి పిరమిడ్ ఆకారంలో ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పిరమిడ్ లో కూర్చుని ధ్యానం చేస్తే శరీరంలోని రెండు లక్షల 72 వేల నాడులు శుద్ధి అవుతాయని, పనిచేసే సామర్థ్యం, దీర్ఘాయుష్షు లభిస్తుందని వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం మాంసం తినడం వల్ల 159 రోగాలు వస్తాయని గుర్తు చేశారు. జంతు వధ చేయడం మహా పాపమని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాఖాహారులుగా మారాలని కోరారు. పిరమిడ్ ధ్యాన మందిరంలో ఉచితంగా ధ్యాన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన ధ్యానులు తమ ధ్యాన అనుభవాలను వివరించారు. పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ప్రతినిధులు దేశిడీ నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, నాగార్జునసాగర్ లోని తిరుమలనాథ పిరమిడ్ వ్యవస్థాపకుడు సతీష్, చిట్యాల పిరమిడ్ వ్యవస్థాపకుడు కిరణ్ కుమార్ రెడ్డి, పున్న పాండు, కూకట్ పల్లి ధ్యానీ లక్ష్మి, పద్మాచారి, బాలరాజు, గోపాల్ ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాయత్ నగర్ సంక్షేమ సంఘం ఎన్నిక



**ప్రజా స్వేచ్ఛ హయత్ నగర్, నవంబర్ 24:**
హయత్ నగర్ (అన్మగల్ )నూతన సంక్షేమ సంఘం సభ్యులూ స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని తన కార్యాలయం లో ఆదివారం కలిశారు,ఈ సందర్బంగా కార్పొరేటర్ జీవన్ రెడ్డి నూతనంగా ఏర్పడిన కమిటి సభ్యులకి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్మగల్ హాయత్ నగర్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానాన్ని,వారి సహాయ సహకారాలతో మరింతగా అభివృద్ధి చేయడానికి వీలుంటుందని జీవన్ రెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమం లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప,నూతనంగా ఏర్పడిన హయత్ నగర్ అన్మగల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెనిగె కుమార్, ఉపాధ్యక్షులు గంగాని లక్ష్మయ్య ,బోడ రవి,ప్రధాన కార్యదర్శి కాటేపాక నర్సింహా,సంక్షేమ సంఘం సభ్యులు జాయ ఈశ్వర్ ,పుడిగిల నర్సింహా , జెనిగె అశోక్ ,గుడ్డేటి అశోక్ ,సూరారం నాగరాజు,దుబ్బాక అశోక్,గంగాని రాము,జెనిగగె గోవర్ధన్ ,బోడ నర్సింహా,మహేష్ మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభలో అందత్వాన్ని జయించిన ఘనుడు

**-అందుల జాతీయ జూనియర్ చెస్ ఛాంపియన్ లో మొదటి బహుమతి పొందిన వి.ఆకాష్**




**ఇబ్రహీంపట్నం ప్రజా స్వేచ్ఛనవంబర్ 24:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రానికి చెందిన నాగరాజు కుమారుడు వి.ఆకాష్ జాతీయ అందుల చెస్ ఛాంపియన్ పోటీల్లో మొదటి బహుమతి పొంది ఇబ్రహీంపట్నం, ఇంకా మన తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఇనుమడింప చేశాడు. ఎఐసిఎఫ్బి నేషనల్ జూనియర్ ఛాంపియన్షిప్ 2024 కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహించగా మొదటి బహుమతి పొంది జాతీయస్థాయిలో రికార్డు సృష్టించాడు .తండ్రి వడ్లకొండ నాగరాజు చిన్నపాటి ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ తన కొడుకును అందత్వనికి ఏది అడ్డు కాదని నిరూపించే విధంగా పెంచడం,అన్ని రకాల ఆటపాటల్లో నేర్పించడం జరిగింది.తాను ఈ స్థాయికి రావడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బ్లైండ్ చెస్ కోచ్ సహాయ సహకారాలు నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెస్ ఛాంపియన్ వి.ఆకాష్ అన్నారు. తనకు ఆర్థికంగా ప్రభుత్వం సహకరిస్తే అను భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చెస్ ఆడి మరిన్ని విజయాలు తేవడానికి ప్రయత్నిస్తానని అన్నాడు.

# వాహనాల తనిఖీల్లో భారీగా పట్టుబడిన నల్ల బెల్లం పట్టిక సారాయి

**ప్రజా స్వేచ్ఛ సూర్యాపేట నవంబర్ 24:**
నల్గొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం నల్గొండ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్, సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో ఈరోజు తెల్లవారుజామున సూర్యాపేటలోని చివ్వెంల మండలం లక్ష్మీనాయక్ తండా శివారులో సూర్యాపేట ఎక్సైజ్ పోలీసులు, ఏసీ ఎన్ఫోర్స్‌మెంట్ నల్గొండ బృందంతో కలిసి సంయుక్తంగా వాహనాల తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలలో భాగంగా

i) (2750) కిలోల నల్లబెల్లం ii) (40) కిలోల పటిక
iii) (10) లీటర్ల నాటు సారాయి
iv) TS 10UA 1467 నెంబర్ గల డీసీఎం వాహనాన్ని స్వాధీన పరుచుకున్నారు. అట్టి డీసీఎం లో ఉన్న నాగయ్య అనే ఒక వ్యక్తిని అరెస్టు చేసినారు.ఏ2, ఏ3, ఏ4 లైన లునావత్ వెంకన్న, ఉపేందర్, వెంకటేశ్వర్లు పరారీలో ఉన్నట్లుగా సూర్యాపేట ఎక్సైజ్ సీఐ మల్లయ్య తెలిపినారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సీఐ రాకేష్, ఎక్సైజ్ ఎస్సైలు సురేందర్ బెనర్జీ, గోపాల్ రావు,



శోభారాణి మరియు హెడ్ కానిస్టేబుల్ లు అఫ్సర్, ఆయుబ్, గఫూర్, కానిస్టేబుల్ క్రాంతి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సన్న రకం వడ్లు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**ప్రజా స్వేచ్ఛ నూతనకల్ నవంబర్ 24:**
రైతుల సౌకర్యార్థం నూతనకల్ మండలం మాచనపల్లి గ్రామంలో సన్న రకం దాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన PACS చైర్మన్ నాగం జయసుధ-సుధాకర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర తో పాటు ప్రభుత్వం అందించే 500 రు బోనస్ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ముంబై వాసులు




**శంకర్‌పల్లి ప్రజా స్వేచ్ఛ నవంబర్ 24:**
శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దంలో శ్రీరాముడు ప్రతిష్ఠించిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం ముంబై వాసులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ముంబై వాసులు వీణసతీష్ షా దంపతులను స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. మరకత లింగాన్ని దర్శించుకోవడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని, ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ముంబై వాసులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**యాదాద్రి-భువనగిరి, ప్రజా స్వేచ్ఛ నవంబర్ 24:**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరిగుట్ట శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆదివారంనాడు గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూధన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ప్రత్యేక దర్శనం చేసుకున్న అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి నరసింహుడి ఆశీర్వాదం పొందిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## సంస్థాన్ నారాయణపురంలోని శ్రీ మార్కండేశ్వర దేవాలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహణ



**సంస్థాన్ నారాయణపురం మండలం ప్రజా స్వేచ్ఛ నవంబర్ 24:**
సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవాలయంలో సాయంత్రం 5 గంటలు నుండి 9 గంటలు వరకు కార్తీక దీపోత్సవం కార్యక్రమము నిర్వహించబడుతుందని దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేల్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్ ఒక ప్రకటన లో తెలిపారు. మహాశివుడికి ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసంలోని చివరి సోమవారం రోజున శివలింగానికి భక్తి శ్రద్దాలతో అభిషేకాలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు

# 90 శాతం సర్వే పూర్తి.. కలెక్టర్లకు సీఎస్ కీలక ఆదేశాలు..!!

హైదరాబాద్(ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాల కంప్యూటరీకరణ ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ శాంతికుమారి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. పలు జిల్లాల్లో సర్వే పూర్తి కాగానే, మరి కొన్ని జిల్లాల్లో 90 శాతానికి పైగా సర్వే కొనసాగుతుండగానే, ఇదే సమయంలో డేటాను కంప్యూటరీకరణ చేయాలని సూచించారు. ఈ సర్వే డాటా నమోదులో డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని సీఎస్ ఆదేశించారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వేలో మొత్తం 1,16,93,698 నివాసాలు గుర్తించగా, శనివారం వరకు 1,05,03,257 నివాసాలలో సర్వే పూర్తి చేసింది. 89.8 శాతం సాధించిందని, 2,61,384 నివాసాలకు సంబంధించిన సర్వే వివరాలు కంప్యూటరీకరణ చేసినట్టు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 25,05,517 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా నేటి వరకు 17,47,056 నివాసాలు సర్వే పూర్తిచేసి 70 శాతానికి చేరుకుందని తెలిపారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూపర్ వైజర్ సస్పెండ్**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారాలు తార్నాక రోడ్లపై దర్శనమిచ్చాయంటూ నిన్న సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకున్నట్టు మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరు గౌతం పొత్రు బీసీ కమిషన్ చైర్మన్‌కు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే బీసీ కమిషన్ చైర్మన్ సంబంధిత కలెక్టరును వివరణ కోరగా, మేడ్చల్ కలెక్టర్ జరిగిన సంఘటనను వివరించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డు నంబర్ 27కు సంబంధించిన సర్వే ఫారాలను సూపర్ వైజర్ తన వాహనంలో తీసుకుని వెళ్తుండగా కిందపడిపోయినట్టు గుర్తించారు. వీటిని గమనించిన జలమండలి సిబ్బంది వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమివ్వగా ఆ ఫారములను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూపర్ వైజర్‌ను సస్పెండ్ చేస్తూ చర్యలు తీసుకున్నట్టు కలెక్టరు తన నివేదికలో పేర్కొన్నారు.

# వనస్థలీపురంలో వనమహోత్సవ వేడుకలు



హైదరాబాద్, నవంబర్ 24(ప్రజా స్వేచ్ఛ

వనస్థలీపురంలోని అనన్య ఏకో రిసార్ట్స్‌లో ఆదివారం రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో వన మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ డి.కె.అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు రెడ్డి సామాజికవర్గ పెద్దలు మరియు రెడ్డి జాగృతి నాయకులు సాదర స్వాగతం పలికారు. అరుణ మాట్లాడుతూ, "రెడ్డి సామాజికవర్గం కలసి పాటుగా ఉండేందుకు, సమాజంలోని అన్ని వర్గాల వారు సుఖసంతోషాలతో ఉండాలని కోరే సమాజంగా పేరొందింది. వన మహోత్సవం ద్వారా ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఎవరు కష్టమంటే వారందరిని అక్కున చేర్చుకుని సహాయం చేసే గుణమున్న వారు రెడ్డి కులస్తులు. కులమత బేధాలు లేకుండా సామాజిక సేవలో వారు పోషిస్తున్న పాత్ర మరువలేనిది. ఇది తరతరాలుగా కొనసాగించాలి." ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, తనను ఆహ్వానించిన నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు రెడ్డి సామాజికవర్గ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందించిన దేవన్న నాయుడ

వనపర్తి నవంబర్ 24 ప్రజా స్వేచ్ఛ



ఇటీవల తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకునీ వచ్చిన సందర్భంగా వనపర్తి ఎంఎల్ఏ తూడి మేఘారెడ్డి కి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాల్మీకి సంఘం కన్వీనర్. కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు ఆదివారం ఉదయం తిరుమల హిల్స్ ఎమ్మెల్యే నివాసంలో తిరుమల వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఆ దేవదేవుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నామని అన్నారు. ఎమ్మెల్యేకు వెంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని అందజేసిన అనంతరం మీ హాయంలో వనపర్తి పట్టణం, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని మొక్కుకున్నట్లు మండ్ల దేవన్ననాయుడు తెలిపారు . ఈ సందర్భంగా ఒకటో వార్డు రాయి గడ్డ లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వార్డులో కల్వర్టుల మీద మ్యానువల్స్, పురాతన కాలం నుండి ఉన్న రెండు ఇనుప కరెంటు స్తంభాలను మార్చాలని, సిసి రోడ్స్ గూర్చి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. సానుకూలంగా స్పందించిన మేఘారెడ్డి త్వరలోనే పనుల్లో మంజూరు చేయించి ప్రారంభిద్దామని అన్నారని దేవన్న నాయుడు తెలిపారు.

# ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్..!!

-పథకాల అమలు ప్రభుత్వ విచక్షణాధికారమని వెల్లడి
-అందులో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పిన హైకోర్టు
-ప్రతీ అంశానికి గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదని స్పష్టీకరణ
-అవినీతి జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్లకు సూచన



హైదరాబాద్(ప్రజా స్వేచ్ఛ

గూడు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక కోసం నియమించిన ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విధాన నిర్ణయం ప్రకారం ప్రయోజనకరమైన పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి విచక్షణాధికారం ఉంటుందని చెప్పింది. అలాంటి అంశాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. ఇందిరమ్మ కమిటీలను సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేందర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. అయితే, ఏ ఉద్దేశం మేరకు పథకం ప్రారంభించారో.. దానికి విరుద్ధంగా అమలు జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్‌కు స్వేచ్ఛనిచ్చింది. ఇందిరమ్మ ఇంటి పథకం కింద తొలిదశలో 4,50,000 గృహాలను నిర్మించాలని, లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని సంకల్పించింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటుచేస్తూ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి 2024, అక్టోబర్ 11న జీవో 33 జారీచేశారు. స్థానికులతో ఈ కమిటీలను కలెక్టర్ ఎంపిక చేస్తారు. పంచాయతీల్లో సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి కమిటీ చైర్మన్‌గా ఇద్దరు స్వయం సహాయక సంఘాల మహిళలు, మరో ముగ్గురు (ఒక బీసీ, ఒక ఎస్సీ లేదా ఎస్టీ తప్పనిసరి) సభ్యులుగా ఉంటారు. మున్సిపల్ వార్డుల్లో కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈ జీవోను సవాల్ చేస్తూ ఏలేటితోపాటు మరొకరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి తీర్పు ఇటీవల వెలువరించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**పారదర్శకంగానే అమలు: ఏఏజీ**

పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'ఎలాంటి అర్హతలు పేర్కొనకుండా సభ్యుల ఎంపిక చట్టవిరుద్ధం. ఇష్టం వచ్చిన వారిని, పార్టీలకు చెందిన కార్యకర్తలను సభ్యులుగా నియమించే ప్రమాదం ఉంటుంది. గ్రామ సభలు, వార్డు కమిటీల ప్రస్తావన లేకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయడం సరికాదు. ఈ కమిటీలను రద్దు చేయాలి'అని కోరారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'రాష్ట్రంలో ఇళ్లు లేని వారి కోసం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కమిటీలున్నా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేస్తారు. ఆవాస్ ప్లస్ 2024 యాప్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాకే ఎంపిక జరుగుతుంది. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా పథకం అమలు ప్రక్రియ సాగుతోంది. ఈ పిటిషన్లను కొట్టివేయాలి'అని చెప్పారు.

**గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదు..**

'పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 6(8) ప్రకారం లబ్దిదారుల ఎంపికకు గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదు. ఈ కేసులో పంచాయతీలో కార్యదర్శి, మున్సిపల్ వార్డులో వార్డుస్థాయి అధికారి ప్రజాపాలన కింద వచ్చిన దరఖాస్తులపై సర్వే నిర్వహిస్తారు. యాప్‌లో కుటుంబంతోపాటు ఆదాయ వివరాలను నమోదు చేస్తారు. అర్హత ప్రమాణాల ప్రకారం లబ్దిదారులను నిర్ధారిస్తారు. పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి స్వేచ్ఛ, విచక్షణ ఉంటుంది. యాప్, కమిటీలు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ.. ఇలా పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. నచ్చిన వారిని కమిటీలు ఎంపిక చేసుకుంటాయని, పిటిషనర్లు భయపడటం అర్థంలేనిది'అని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

# తొమ్మిది రోజులపాటు ప్రజా పాలన విజయోత్సవాలు..!!

-వచ్చే నెల ఒకటి నుంచి తొమ్మిదో తేదీ వరకు నిర్వహణ: సీఎం రేవంత్ రెడ్డి
-4న పెద్దపల్లి సభలోగ్రూప్4కు ఎంపికైనోళ్లకు జాయినింగ్ ఆర్డర్స్
-లక్ష మంది తల్లుల సమక్షంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
-విజయోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రంలో 9 రోజులపాటు ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించనున్నట్టు సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. 4న పెద్దపల్లి సభ వేదికగా గ్రూప్ -4 తో పాటు వివిధ జాబులకు ఎంపికైన 9 వేల మందికి నియామక పత్రాలు అందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. శనివారం సీఎం రేవంత్రెడ్డి సెక్రటేరియెట్ లో ప్రజాపాలనవిజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. మంత్రులు శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్ పాల్గొన్నారు. తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతోపాటు భవిష్యత్తు ప్రణాళికను ప్రజలకు వివరించాలని రేవంత్ తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలన్ని వారంలో జరిగేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. శాఖలవారీగా రోజుకో మంత్రి తొలి ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికను మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని సూచించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**రాష్ట్రమంతటా పండుగ వాతావరణం**

సెక్రటేరియట్ పరిసరాలు, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిరిసేలా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.తెలంగాణ సంస్కృతి, కళారూపాలు ఉట్టి పడేలా డ్రోన్ షో నిర్వహించాలని సూచించారు. రాష్ట్రమంతటా అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లోనూ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్సవ వాతావరణం ఉట్టిపడాలని పేర్కొన్నారు.

**తెలంగాణ తల్లి విగ్రహ పనుల పరిశీలన**

రివ్యూ తర్వాత సెక్రటేరియెట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను సీఎం పరిశీలించారు.వచ్చే నెల 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. ఆ రోజు సాయంత్రం జరిగే ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, విద్యావంతులు, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలని అధికారులకు సీఎం సూచించారు. నియోజకవర్గానికో వెయ్యి మంది చొప్పున మహిళా శక్తి ప్రతినిధులను ఆహ్వానించి, లక్ష మంది తెలంగాణ తల్లుల సమక్షంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# యాచకునికి దుప్పట్లు అందజేత...

కేసముద్రం, నవంబర్ 24, ప్రజా స్వేచ్ఛ

కేసముద్రం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న యాచకునికి గిరిజన బాలికల గురుకుల కళాశాల చైర్మన్ బొట్టు రమేష్ ఆదివారం నాడు దుప్పట్లను అందజేశారు.ఈ సందర్భంగా యాచకునికి ప్రతిరోజు ఉదయం అల్పాహారం జీవితాంతం అందజేస్తానని తెలిపారు.చలి తీవ్రత ఎక్కువ ఉండటంతో ఇబ్బంది పడుతున్న యాచకున్ని చూసి చలించిపోయి చలి నుంచి రక్షణగా ఉండేందుకు దుప్పట్లను అందజేశారు..వీరి మానవతా దృక్పథానికి పలువురు.అభినందించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఆయూబ్ ఖాన్ పాల్గొన్నారు.



## బిజినెస్


# దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.26,533 కోట్ల ఎఫ్‌పీఐ పెట్టుబడులు ఔట్..!




అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తిరిగి ఎన్నికవ్వడం, మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నెలలో ఇప్పటి వరకూ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) రూ.26,533 కోట్ల విలువైన పెట్టుబడులు ఉపసంహరించారు. దేశీయ కార్పొరేట్ సంస్థల త్రైమాసిక ఫలితాలు అంతంతే ఉండటంతోపాటు చైనా మార్కెట్లలో పెట్టుబడుల దిశగా విదేశీ ఇన్వెస్టర్లు దృష్టి సారిస్తున్నట్లు కనిపిస్తున్నది. అక్టోబర్ నెలతో పోలిస్తే ఈ నెలలో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు తక్కువగా రూ. 94,017 కోట్ల పెట్టుబడులు ఉపసంహరించారు. ఓవరాల్‌గా ఇప్పటి వరకూ విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడులు నికరంగా రూ.19,940 బయటకు వెళ్లిపోయాయి. సెప్టెంబర్ నెలలో దేశీయ మార్కెట్లలో రూ.57,724 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టారు. గత ఏడాది కాలంలో ఇది తొమ్మిది నెలల గరిష్టం. ఈ నెల 22 నాటికి ఎఫ్ పీఐలు రూ.26,533 కోట్ల పెట్టుబడులు విత్ డ్రా చేస్తే గత నెలలో రూ.94,017 కోట్లుగా నిలిచింది. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ విధాన నిర్ణయాలను బట్టి భవిష్యత్ పరిణామాలు ఉంటాయని విశ్లేషకులు చెప్పారు.

## టాప్-8 సంస్థల ఎం-క్యాప్ రూ.1.55 లక్షల కోట్లు వృద్ధి..


### హెచ్డీఎఫ్సీ బ్యాంక్.. టీసీఎస్‌లకు భారీగా లబ్ధి..!




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలో టాప్-10 కంపెనీలలో ఎనిమిది కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,55,603.45 కోట్లు వృద్ధి చెందింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భారీగా లబ్ధి పొందాయి. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1,536.8 పాయింట్లు (1.98 శాతం), ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 374.55 (1.59 శాతం) పాయింట్లు పెరిగాయి. బీఎస్ఈ సెన్సెక్స్ శుక్రవారం 1961.32 పాయింట్లు (2.52 శాతం) వృద్ధి చెంది 79,117.11 పాయింట్లు పెరిగితే, ఎన్ఎస్ఈ నిఫ్టీ 557.35 (2.39 శాతం) పుంజుకుని 23,907.25 పాయింట్ల వద్ద స్థిర పడ్డాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.40,392.91 కోట్లు వృద్ధి చెంది రూ.13,34,418.14 కోట్ల వద్ద స్థిర పడింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ.36,036.15 కోట్లు పెరిగి, రూ.15,36,149.51 కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.16,266.54 కోట్లు పుంజుకుని రూ.9,01,866.22 కోట్ల వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.16,189.33 కోట్ల లబ్ధితో రూ.7,90,151.83 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.13,239.95 కోట్లు పెరిగి రూ.5,74,569.05 కోట్లకు చేరుకున్నది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.11,508.91 కోట్లు పుంజుకుని రూ.5,94,272.93 కోట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.11,260.11 కోట్లు వృద్ధి చెంది రూ.8,94,068.84 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.10,709.55 కోట్లు పెరిగి రూ.7,28,293.62 కోట్ల వద్ద ముగిసింది.

# అదానీ-హిండెన్ బర్గ్ కేసు..

### అమెరికా అభియోగాలను రికార్డుగా పరిగణించాలని సుప్రీంలో పిటిషన్




గౌతం అదానీ- హిండెన్ బర్గ్ వివాదంపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. సౌర విద్యుత్ ప్రాజెక్టులకు ఆమోదం పొందేందుకు భారత్ లోని వివిధ రాష్ట్రాల అధికారులకు ముడుపులిచ్చారన్న ఆరోపణలపై అమెరికా కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. అమెరికా కోర్టులో అభియోగాలను గౌతం అదానీ %-% హిండెన్ బర్గ్ కేసులో రికార్డులుగా పరిగణించాలని పిటిషనర్ కోరారు. అమెరికా కోర్టులో అభియోగాలకు గౌతం అదానీ-హిండెన్ బర్గ్ కేసుకు సారూప్యత ఉందన్నారు. అమెరికా కోర్టులో అభియోగాల నమోదుతో 'అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందని వెల్లడిస్తుంది. ఈ ఆరోపణలు తీవ్రమైనవి. జాతి ప్రయోజనాల రీత్యా భారత దర్యాప్తు సంస్థలు కూడా దర్యాప్తు చేపట్టాలి' అని పిటిషనర్ అభ్యర్థించారు. ఈ అంశంపై దర్యాప్తు చేస్తున్న సెబీ కూడా సమగ్ర నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఐపీఎల్ వేలంలో రికార్డు ధర పలికిన రిషబ్ పంత్.. అయ్యర్‌కు కూడా భారీ ధర



ఐపీఎల్ 2025 మెగా వేలంలో భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ రికార్డు ధర పలికాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు పంత్ అమ్ముడుపోయాడు. లక్నో టీమ్ పంత్‌ను రూ.27 కోట్లకు కొనుగోలు చేసింది. దాంతో ఐపీఎల్ 2024 టైటిల్ విన్నింగ్ టీమ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ రికార్డు బద్దలైంది. పంత్ కంటే ముందు శ్రేయాస్ అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ టీమ్ రూ.26.75 కోట్లకు దక్కించుకుంది. శ్రేయాస్ అయ్యర్ కోసం పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు పోటీపడ్డాయి. వేలం రూ.7.5 కోట్లు దాటిన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ పోటీలోకి వచ్చింది. రెండు జట్లు ధర పెంచుకుంటూ పోయాయి. దాంతో ఐపీఎల్ వేలంలో రూ.20 కోట్ల మార్క్ దాటిన తొలి భారత ప్లేయర్‌గా శ్రేయాస్ అయ్యర్ రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్ 2024లో మిచెల్ స్టార్క్ రూ.24.75 కోట్లు ధర పలికి అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డు క్రియేట్ చేశాడు. ఇప్పుడు ఆ రికార్డును శ్రేయాస్ అయ్యర్ బద్దలు కొట్టాడు. ఐపీఎల్‌లో రూ.25 కోట్ల మార్కు దాటిన మొదటి ఆటగాడిగా కూడా అయ్యర్ రికార్డు నెలకొల్పాడు. చివరికి పంజాబ్ కింగ్స్ జట్టు శ్రేయాస్ అయ్యర్‌ను రూ.26.75 కోట్లకు దక్కించుకుంది. దాంతో స్టార్క్ రికార్డు బద్దలైంది. ఆ తర్వాత కాసేపటికే శ్రేయాస్ అయ్యర్ రికార్డును రిషబ్ పంత్ బద్దలు కొట్టాడు. కాగా, ఈసారి వేలంలో మిచెల్ స్టార్క్ ధర ఘోరంగా పడిపోయింది. గత ఐపీఎల్‌లో రూ.24.75 కోట్ల ధర పలికిన స్టార్క్ ఈసారి 11.75 కోట్లకు అమ్ముడు పోయాడు.

## స్పోర్ట్స్

## టెస్టుల్లో కోహ్లీ 30వ సెంచరీ.. ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన భారత్



బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో ఆస్ట్రేలియా ముందు భారత్ భారీ లక్ష్యాన్ని ఉంచింది. రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 487 పరుగుల వద్ద భారత్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఆస్ట్రేలియాకు 533 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం లక్ష్యఛేధన కోసం బరిలో దిగిన ఆస్ట్రేలియా ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. బుమ్రా బౌలింగ్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్ నాథన్ మెక్ స్వీని ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అంతకుముందు మూడో రోజు ఆట మొదలవగానే భారత ఓపెనర్‌లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ తమ నిలకడైన ఆటను కొనసాగించారు. అయితే కాసేపటికి తన వ్యక్తిగత స్కోర్ 77 పరుగుల వద్ద కేఎల్ రాహుల్ ఔటయ్యాడు. ఆ తర్వాత జైస్వాల్ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. తర్వాత ఆటలో దూకుడు పెంచి 161 పరుగులకు చేరుకున్న తర్వాత ఔటయ్యాడు. జైస్వాల్ ఔట్ తర్వాత పంత్, ధ్రువ్ జురేల్ వెంటవెంటనే ఔటయ్యారు. విరాట్ కోహ్లీ నిలదొక్కుకుని వాషింగటన్ సుందర్ (29), నితీష్ రెడ్డి (38 నాటౌట్) సహకారంతో పరుగుల వరద పారించాడు. మొత్తానికి 145 బంతులను ఎదుర్కొని టెస్టుల్లో తన 30వ సెంచరీని సాధించాడు. అంతకుముందు కేఎల్ రాహుల్ ఔటవగానే క్రీజులోకి వచ్చిన పడిక్కల్ (25) కుదురుకుంటున్నట్లే కనిపించినా కొద్దిసేపటికే ఔటయ్యాడు.

# వేలంలో అమ్ముడు పోని పడిక్కల్.. డేవిడ్ వార్నర్.. కారణమిదేనా..?




భారతీయ క్రికెట్ అభిమానులకు కన్నుల పండువగా నిలిచే ఐపీఎల్.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు జట్ల ఎంపిక కోసం జరిగే వేలం అంటే అంతే క్రేజీ. ఐపీఎల్ ఆటగాళ్ల వేలంలో ప్రతి ఏటా ఆశ్చర్యకర ఘటనలు నమోదు చేసుకుంటూనే ఉన్నాయి. అన్ క్యాప్డ్ ప్లేయర్ మీద అసాధారణ మొత్తం చెల్లిస్తుంటాయి ఫ్రాంచైజీలు. కానీ అనుభవం గల ప్లేయర్ మాత్రం అమ్ముడు పోక పోవడం విచిత్రంగా ఉంటుంది. ఐపీఎల్ 2025 కోసం ఆదివారం సౌదీ అరేబియా రాజధాని జెడ్డాలో జరిగిన తొలి రోజు వేలం కూడా అందుకు భిన్నంగా ఏమీ లేదు. టీం ఇండియా ప్లేయర్ దేవ్ దత్ పడిక్కల్ కోసం ఏ ఫ్రాంఛైజీ బిడ్ దాఖలు చేయలేదు. లెఫ్ట్ హ్యాండ్ టాప్ ఆర్డర్ బ్యాటర్ పడిక్కల్.. ప్రస్తుతం టీం ఇండియాకు ప్రాతినిధ్యం వహించట్లేదు కానీ.. దేశవాళీ క్రికెట్ లో కర్ణాటకకు ఆడుతున్నాడు. ఈ 24 ఏండ్ల కుర్రాడు ఐపీఎల్ టోర్నీలో 1500కి పైగా పరుగులు చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 123 పరుగులు. గత సీజన్ లో లక్నో సూపర్ జెయింట్స్, 2023లో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీలకు ఆడాడు. 200లకు పైగా పరుగులు చేసిన అతడికి 2020, 2021 బెస్ట్ సీజన్లుగా నిలిచాయి. ప్రస్తుత వేలంలో అత్యధికంగా రిషబ్ పంత్ రూ.27 కోట్లు, శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లు పలికారు. కానీ రిషబ్ పంత్, శ్రేయాస్ అయ్యర్ మాదిరిగా స్టార్ ప్లేయర్ అయినా దేవ్ దత్ పడిక్కల్ మాత్రం ఎంపిక కాలేదు. ఈ సీజన్‌లో ఎంపిక కానీ పడిక్కల్ ఒక్కడే కావడం గమనార్హం. 2009 నుంచి ఐపీఎల్ లో భాగస్వామిగా ఉన్న డేవిడ్ వర్నర్ రెండు టీంలకు ఆడాడు. తొలుత ఢిల్లీ క్యాపిటల్స్, తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. మూడుసార్లు ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న వార్నర్.. 2016లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు సారథిగా ఐపీఎల్ టైటిల్ తెచ్చి పెట్టాడు. ఐపీఎల్ లో బుల్ గా చెప్పుకునే వార్నర్ 6565 పరుగులు చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 140 పరుగులు.




# శివరాజ్ కుమార్ 'భైరతి రణగల్' ట్రైలర్ రిలీజ్

కన్నడ చక్రవర్తి స్టార్ హీరో శివరాజ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం భైరతి రణగల్. ఈ సినిమాకు నర్తన్ దర్శకత్వం వహిస్తుండగా.. సప్త సాగరాలు దాటి హీరోయిన్ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా కన్నడలో నవంబర్ 15న ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన టాక్‌తో తాజాగా తెలుగులో డబ్ చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే శివరాజ్ కుమార్ మరోసారి తన మాస్ యాక్షన్‌తో అలరించబోతున్నట్లు తెలుస్తుంది. 2017లో సూపర్ హిట్ చిత్రంగా నిలిచిన మఫ్తీకి ప్రీక్వెల్‌గా ఈ చిత్రం వస్తుండగా.. గీతా పిక్చర్స్ బ్యానర్ పై గీతా శివరాజ్ కుమార్ ఈ సినిమాను నిర్మించింది. తెలుగుతో పాటు తమిళంలో ఈ చిత్రాన్ని నవంబర్ 29న విడుదల చేయనున్నారు మేకర్స్.

# సుకుమార్, రామ్ చరణ్ సినిమాలో సాయి పల్లవి.?


టాలీవుడ్ అగ్ర దర్శకుడు సుకుమార్ పుష్ప 2 సినిమాతో ఫుల్ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. గత 5 ఏండ్లుగా ఈ ప్రాజెక్ట్‌తోనే ట్రావెల్ అవుతున్నాడు సుకుమార్. అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం కొన్ని రోజులు గ్యాప్ తీసుకోనున్నాడు సుకుమార్.అయితే పుష్ప 2 అనంతరం ఈ లెక్కల మాస్టార్ రామ్ చరణ్‌తో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆర్‌సీ17 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తి చేసుకున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమాలో హీరోయిన్‌కు సంబంధించి ఒక క్రేజీ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కథానాయికగా.. సాయి పల్లవిని తీసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే రామ్ చరణ్‌తో ఫస్ట్ జోడి కట్టబోతుంది సాయి పల్లవి. కాగా దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



# టాలీవుడ్ రేసులో భాగ్య శ్రీ బోర్సే దూకుడు.!

గత ఐదేళ్లలో టాలీవుడ్‌కు దూసుకొచ్చిన హీరోయిన్లు ఎవరు అంటే ముందుగా గుర్తుకొచ్చే పేర్లు కృతి శెట్టి, శ్రీలీల. వీళ్ళతో పాటు చాలా మంది ముద్దుగుమ్మలు పరిచయమైనా.. వీళ్ళ స్థాయిలో ప్రభావం చూపించలేదు.తాజాగా మరో బ్యూటీ ఇదే దూకుడు చూపిస్తున్నారు. తొలి సినిమా ఫ్లాప్ అయినా.. మూడు సినిమాలు సైన్ చేసి సంచలనం రేపుతున్న ఆ భామ ఎవరో తెలుసా..? కరోనా టైమ్‌లో కరోనా కంటే వేగంగా తెలుగు ప్రేక్షకులకు చేరువైన బ్యూటీ కృతి శెట్టి.ఉప్పెన అనే ఒక్క సినిమాతో కుర్రాళ్ల గుండెలకు బాగానే గాయం చేసారు ఈ భామ. అదే ఊపులో రెండేళ్ల పాటు వరస సినిమాలతో రచ్చ రచ్చ చేసారు కృతి శెట్టి.ఈమె తర్వాత శ్రీలీల ఇదే స్థాయిలో దూకుడు చూపించారు. ఇప్పుడు ఈ ఇద్దరూ సైలెంట్ అయిపోయారు. కృతి శెట్టికి తెలుగు కంటే తమిళం, మలయాళం నుంచి ఆఫర్స్ ఎక్కువగా వస్తున్నాయి.దాంతో అక్కడే ఫోకస్ చేస్తున్నారు ఈ బ్యూటీ. మరోవైపు శ్రీలీలకు రవితేజ సినిమాతో పాటు నితిన్, పవన్ కళ్యాణ్ సినిమాలు చేతిలో ఉన్నాయి. మరోవైపు పుష్ప 2లో స్పెషల్ సాంగ్ కూడా చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీలీల దూకుడు కాస్త తగ్గడంతో భాగ్య శ్రీ బోర్సే రేసులోకి వచ్చారు.మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా భాగ్య శ్రీ మాత్రం హిట్ అయ్యారు. ఆమె గ్లామర్‌కు రెస్పాన్స్ అదిరిపోయింది. నిజానికి ఈ సినిమా విడుదలకు ముందే మూడు నాలుగు సినిమాలు ఓకే చేసారు భాగ్యశ్రీ. అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి.ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి, విజయ్ దేవరకొండ సినిమాతో పాటు దుల్కర్ సల్మాన్‌తో నటిస్తున్నారు. దుల్కర్ సల్మాన్‌తో రానా నిర్మిస్తున్న కాంతాలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా నటిస్తున్నారు.






# పుష్ప 2 ది రూల్..

## అల్లు అర్జున్, శ్రీలీల కిస్సిక్ ఫుల్ సాంగ్ వచ్చేసింది

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ – సుకుమార్ కాంబోలో వస్తోన్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ . డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీగా ఉంది టీం. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం కిస్సిక్ లిరికల్ సాంగ్‌ను లాంచ్ చేశారు. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ పాటలో అల్లు అర్జున్, శ్రీలీల స్టైలిష్ ఊరమాస్ స్టెప్పులతో హొరెత్తిస్తున్నారు. కిస్సిక్ సాంగ్ సినిమాకే హైలెట్‌గా నిలువనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. లీల, బన్నీ స్టైలిష్ కలర్‌ఫుల్ డ్యాన్స్‌తో థియేటర్లు దద్దరిల్లిపోవడం గ్యారంటీ అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. చంద్రబోస్ రాసిన ఈ పాటను   పాడింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. ఫస్ట్ పార్ట్‌కు అదిరిపోయే ఆల్బమ్ అందించిన డీఎస్పీ మరోసారి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' నుంచి థర్డ్ సింగిల్ అప్‌డేట్

ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఆచార్య సినిమా వచ్చిన ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో వారి ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న గేమ్‌ఛేంజర్  పైనే ఉన్నాయి. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్  ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాను సంక్రాంతి? కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్.అయితే మూవీ నుంచి ఇప్పటికే టీజర్‌తో పాటు రెండు పాటలను విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా థర్డ్ సింగిల్ అప్‌డేట్‌ను వెల్లడించారు మేకర్స్. ఈ మూవీలోని థర్డ్ సింగిల్‌ను నవంబర్ 28న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ మూవీలో కన్నడ నటుడు జయరాయ్, సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్లర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492